నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
గురువారం | 14 మార్చి 2024 | www.navatelangana.com

కలెక్టర్‌ను సన్మానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



సిద్దిపేట జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం మను చౌదరిని హుస్నాబాద్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సన్మానించారు. జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన హుస్నాబాద్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

కాలువల నిర్మాణం పూర్తవ్వాలి

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ మను చౌదరి బుధవారం సందర్శించారు. ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్ గురించి డీఈలు ప్రశాంత్, కరుణ శ్రీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గానికి జీవనాధారమైన ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అంతేకాకుండా ప్రాజెక్టు స్టేటస్, నీటిని పంపింగ్ చేసే కెనాల్స్ కు కావలసిన భూసేకరణ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఏది ఏమైనా మూడు నెలల్లోపు ప్రాజెక్టు పూర్తి చేసి ఇక్కడి రైతాంగానికి నీరందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ బెన్ షాలోమ్, అక్కన్నపేట తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలందేనా..!

- గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన కార్పొరేషన్లు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉపాధి పథకాల్లేవు
- అందని ద్రాక్షైన దళిత, బీసీ, మైనార్టీ బంధు పథకాలు
- కొత్త ప్రభుత్వ సబ్సిడీ రుణాలివ్వాలనే డిమాండ్



కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలున్నాయి. ఆరు గ్యారంటీలనే పథకాల్ని అమలు చేస్తున్నందున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా కూడా స్వయం ఉపాధి కోసం రుణాలివ్వాలనే డిమాండ్ ముందుకొస్తుంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న సంక్షేమ శాఖలకు సరిపడ నిధులిచ్చి ఆయా సామాజిక వర్గాలకు ఉపాధి కల్పించాల్సిన అవసర ముంది. గత ప్రభుత్వం దళిత, బీసీ, మైనార్టీ బంధు పేరిట కార్పొరేషన్లను నిర్వీర్యం చేసింది. ఈ ప్రభుత్వమైనా వివిధ పథకాల ద్వారా అర్హులైన పేదలు, యువతకు లబ్ధి చేకూర్చా లని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు కోరుతున్నాయి.

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా వివిధ పథకాలను అమలు చేయాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీతో కూడిన రుణాలివ్వాలి. వ్యవసాయానికి సంబంధించి నిరుపేద రైతు కుటుంబాలకు బోరు, బావులు, విద్యుత్ కనెక్షన్, మోటర్ సదుపాయం కోసం రుణాలివ్వాల్సి ఉంది. మినీ డైయిరీ పథకం కింద పాడి గేదెలివ్వడం ద్వారా ఉపాధి కల్పించాలి. నైపుణ్యం కల్గిన యువత స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకులకు సంబంధంలేకుండా సబ్సిడీ రుణాలివ్వాలి. బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ వృత్తులు చేసుకునే కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి. లక్ష రూపాయల చొప్పున సబ్సిడీతో కూడిన రుణాలివ్వాలి. మైనార్టీల్లోని పేదలకు కూడా స్వయం ఉపాధి కోసం రుణ సదుపాయం కల్పించాలి. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కూడా గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు రుణ సదుపా యం కల్పించాలి. వ్యవసాయానికి సంబంధించి కూడా రుణాలివ్వాలి. ఇవన్నీ కూడా ప్రతి ఏటా కార్యాచరణ ప్రణాళిక ద్వారా అమలు చేయాలి.

బంధు పథకం పేరిట అందని సాయం..

2021-2023 వరకు మూడేళ్ల పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాల అమలు ప్రణాళికలకే పరిమితమయ్యాయి. గ్రౌండింగ్‌కు నోచలేదనే అభిప్రాయముంది. గత ఆర్థిక సంవత్సరంలో దళిత, బీసీ, మైనార్టీ బంధు పేరిట కాలయాపన చేశారు. దళిత బంధు పేరిట ప్రతి నియోజకవర్గంలో 1100 మందికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని లబ్ధిదారుల్ని గుర్తించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లో కలిపి 11 వేల మంది దళితులకు బంధు పథకం కింద రూ.1100 కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఏ ఒక్కరికీ ఒక్క పైసా కూడా ఆర్థిక సహాయం అందలేదు. అదే విధంగా బీసీ, మైనార్టీ బంధు పేరిట ఒక్కో లబ్ధిదారునికి లక్ష రూపాయల చొప్పున ఇస్తామని లబ్ధిదారుల్ని ఎంపిక చేశారు. తీరా ఎన్నికల కోడ్ రావడంతో అవన్నీ గ్రౌండింగ్ చేయలేదు. గిరిజన బంధు పరిశీలన పేరిట ఆ ఏడాది గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఎవరికీ రుణాలివ్వలేదు.

కార్యాచరణ ప్రణాళికలు అమలయ్యేనా..

ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు. ఆ ఆర్థిక సంత్సరంలో జిల్లాల వారిగా ఎంత మందికి ఏఏ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించాలనేది ముందే లక్ష్యంగా నిర్ణయిస్తారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి. ముందే నిర్ణయించిన ప్రణాళికల మేరకు ఆయా జిల్లాల్లోని మండలాల వారిగా వివిధ పథకాల కోసం దరఖాస్తుల్ని స్వీకరించి అర్హులైన లబ్ధిదా రుల్ని ఆయా శాఖల అధికారులు గుర్తిస్తారు. ఇందు కోసం గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల్ని ఎంపిక చేయాలి. అలా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఎంచుకున్న యూనిట్లను గ్రౌండింగ్ చేయాలి. బ్యాంకు రుణంతో పాటు ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికల ప్రకారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ పథ కాల్ని అమలు చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం ఏటా కార్యా చరణ ప్రణాళికలు సిద్ధం చేయడం తప్ప అమలు చేయలేదు. బడ్జెట్ ఇవ్వకుండా కాలయాపన చేసింది. తీరా ఎన్నికల ఏడాదితో బంధు పథకాల పేరు చెప్పి దాట వేసింది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పినందున ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలివ్వాలని డిమాండ్ ఉంది.

కార్పొరేషన్ల ద్వారా రుణాలివ్వాలి..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికల్ని అమలు చేయాలని కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అశోక్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బంధు పథకాల పేరిట రుణాలివ్వలేదన్నారు. ప్రతి ఏటా యాక్షన్ ప్లాన్ అమలు చేయడంలో నిర్లక్ష్యం కొనసాగిందన్నారు. కొత్త ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు అధిక బడ్జెట్ కేటాయించి సబ్సిడీ పథకాల్ని అమలు చేయాలన్నారు.



జీహెచ్ఎంసీ అడహక్ కమిటీ సమావేశంలో కార్పొరేటర్..

నవతెలంగాణ-రామచంద్రాపురం

జీహెచ్ఎంసీ అడహక్ కమిటీ సమావేశంలో బుధవారం భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి పాల్గొన్నారు. గత నెలలో జరిగిన జీహెచ్ఎంసీ సర్వ సాధారణ సమావేశంలో హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ నేతృత్వంలో శానిటేషన్ మరియు అడ్వర్టైజ్మెంట్‌కు రెండు అడహక్ కమిటీలు నియమించారు. అందులో భాగంగా భారతినగర్ 111 డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డిని అడ్వర్టైజ్మెంట్ కమిటీలో సభ్యురాలుగా నియమించారు. దాంతో బుధవారం జరిగిన సమావేశంలో కార్పొరేటర్ సింధు పాల్గొని నగర వాసుల నుంచి సూచనలు, సలహాలు తెలుపగలరని ప్రత్యేకంగా కోరారు.

మేదినిపూర్ శివారులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండలం మేదినిపూర్ శివారులో బుధవారం చెట్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. రోడ్డు వెంట వెళ్తున్న వారు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని వయస్సు సుమారు 40-45 ఏండ్ల మధ్య ఉంటుందని.. అతడు చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు. అలాగే మృతుడి ఎత్తు 5.2 అడుగుల ఉన్నట్టు చెప్పారు. మంగళవారం రోజునే మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఆకలితో లేదా మూర్చతో చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుని వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



బాధితులకు ఇళ్లు, పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-సిద్దిపేట


కొండపాక మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇళ్లు నష్టపోయిన బాధితుడికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, నష్టపరిహారం కింద రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో వెలకటూరి బాలయ్య, ఇతరులు కూడా ఉన్నారన్నారు. బాలయ్యకు సర్పంచ్ చిట్టి మాధురి, డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డిలు డబుల్ బెడ్ రూమ్, రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని బాండ్ పేపర్ ద్వారా గత సంవత్సరం ఫిబ్రవరిలో రాయించి ఇచ్చినట్లు తెలిపారు. అనేకమార్లు వారిని కలసినా ఫలితం లేకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ చూపి బాలయ్యకు ఇతరులకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకుడు శ్రీకాంత్, బాధితులు వెల్కటూర్ బాలయ్య, గణేష్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండల కేంద్రంలో సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. గ్రామ అభివృద్ధికి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్, చాయతీరాజ్ ఏఈ వెంకటేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కిషన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్మా రామచంద్రం, పండరీ గౌడ్ ,ఉప్పలయ్య, పర్శరాములు, బిట్ల శ్రీనివాస్, బాగన్న కరుణాకర్, యాదగిరి, రాజేశం గౌడ్, కనకయ్య, లక్ష్మణ్, కైలాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




మల్లన్నకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-దుబ్బాక

పురపాలిక పరిధిలోని ఒకటో వార్డు లో రేకులకుంట మల్లికార్జున స్వామి దేవాలయంలో నూతనంగా నియమితులైన పూజారులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న ,ఎల్లమ్మలకు సుంకు, ఒడిబియ్యం, పెద్దపట్నం వేశారు. ఈ పూజల్లో పూజారులు ముత్యంపేట పర్వతాలు, పయ్యావుల బాలయ్య, ధారబోయిన పర్వతాలు, దారబోయిన రాజయ్య, గాంతుల నరేష్, ముత్యంపేట వెంకటేష్, ధారబోయిన ఎల్లయ్య, ధారబోయిన రమేష్ పలువురున్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

నవతెలంగాణ-దుబ్బాక



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు నర్మేట ఏసురెడ్డి, మండల ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం దుబ్బాకలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ సర్కారు రెడ్లను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అగ్రవర్ణాల్లోనూ పేదలున్నారని గుర్తించి వారి అభ్యున్నతికి పాటుపడాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ సర్కారు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పరిశ్రమల్లో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయరాజు
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కార్యాలయం ఎదుట నేడు ధర్నా

నవతెలంగాణ-గుమ్మడిదల



పరిశ్రమలో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించి.. ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం వెంటనే అందజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో గాయపడిన కార్మికులకు పరిశ్రమ యాజమాన్యాలే మెరుగైన వైద్యం అందజేయించాలన్నారు. గుమ్మడిదల మండలంలోని బొంత పల్లి పారిశ్రామికవాడలో గల పలు రసాయన, రసాయనేతర పరిశ్రమల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మిక కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం అందజేయకుండా.. సమగ్ర విచారణ జరుపకుండా పరిశ్రమ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఆర్సీపురంలోని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎదుట నేడు(గురువారం) వివిధ పారిశ్రామిక ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులతో భారీ ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిద్దిపేట



టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత మొల్లమాంబ జయంతిని సిద్దిపేట పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మొల్ల విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొల్ల రామాయణం చాలా ప్రసిద్ధిగాంచిందన్నారు. అష్టదిగ్గజాలలో ప్రముఖుడైన తెనాలి రామకృష్ణ లాంటి ఉద్దండులను వాదనలో ఓడించిన చరిత్ర మొల్లదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నేతలు ఎల్లం, రామచంద్రం పాల్గొన్నారు.

కుమ్మర సంఘం ఆధ్వర్యంలో..

ఆతుకూరి మొల్లమాంబా జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీకి విద్య అవసరం లేదు, అక్షరాస్యత వైపు అడుగులు వేయాల్సిన పనిలేదని మహిళలను పక్కనపెట్టిన ఆ రోజుల్లో తన కలంతో అందరికీ సమాధానం చెప్పి రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి రచించిన తొలి తెలుగు కవయిత్రి అని కొనియాడారు. రామయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆ కాలంలో స్త్రీ కవిత్వంపై, సూద్ర కవిత్వంపై పూర్తిగా నిషేదం ఉన్నా సరస్వతీ తనయులుగా ఉన్న స్త్రీలు సాహిత్యంలో ఏ మాత్రం తక్కువ కాదని, ప్రకృతిని ఆరాధించి, సమాజాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు సాహిత్య ప్రియులేనన్న సత్యాన్ని అక్షర రూపం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోషియట్ అధ్యక్షులు రాంచంద్రం, జిల్లా కోశాదికారి నాంపల్లి వేంకటేష్ , జిల్లా నాయకులు కాట్కూరి రవీందర్ , ముడపల్లి భూమయ్య నార్లపురం తిరపతి, గారిల్లపురం సాయిబాబా, దరిపల్లి బిక్షపతి, జిల్లా యువజన సంఘం సహాయ కార్యదర్శి రేణికుంట రమేష్, దరిపల్లి నాగరాజు, చిన్నకొడురు మండల అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి భాగయ్య, దరిపల్లి రాజు, లింగం, రాష్ట్ర యువజన నాయకులు నెల్లుట్లా విజయ్, తరిగొప్పుల రాంచందం, నేలుట్లా రాజు, అంజనేయులు, దరిపల్లి లింగం, తిరుపతి, గోవిందారం కనకయ్య పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..





నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని గార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారిగా సలావుద్దీన్, ప్రధానోపాధ్యాయులుగా రాజు, ఉపాధ్యాయులుగా శివ శంకర్, వరుణ్, మోక్ష, ఇబ్రహీం, మహబూబ్, సుశాంత్, చందన్ తేజ్,గంగోత్రి వ్యవహరించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణు గౌడ్, ఉపాధ్యాయులు రేణుక, సతీ శ్వర్, మల్లేశం, అరవింద్‌పాల్గొని విద్యార్థులను అభినందించారు.

కంగ్టి : మండల పరిధిలోని నాగూర్(బీ)గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా దీపిక, మండల విద్యాధికారిగా అంజలీ, ప్రధానోపాధ్యాయులుగా అభిషేక్, ఈరమ్మ, రాజేశ్వరి, మేనకా,మౌనిక, చింటు, నితిన్, కేదార్ స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ విఠల్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మనుషులందరూ ఒక్కటే

-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-రాయపోల్



సమాజంలో మనుషులందరూ ఒక్కటేనని బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ వంటి మహనీయులు చాటి చెప్పారని, సమ సమాజ నిర్మాణం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేశారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని అనాజీపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగం పై డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మనుషులందరు సమానమే అన్నారు. విద్యార్థులు ఇంగ్లీషు, కంప్యూటర్ సాంకేతిక నైపుణ్యత పై పట్టు పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మేరి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, గ్రామ నాయకులు నర్సయ్య రాజయ్య రాజు పాల్గొన్నారు.

సెమీకండక్టర్ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు

- గీతం చర్చాగోష్ఠిలో నరేంద్ర కొర్లెపారా..

నవతెలంగాణ-పటాన్‌చెరు



సెమీకండక్టర్ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, 2030 నాటికి మార్కెట్ విలువ 3.1 ట్రిలియన్ డాలర్లకు పెరగనుందని సినాప్సిస్ సీనియర్ డైరక్టర్ సెట్ లీడర్ నరేంద్ర కొర్లిపారా చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని జీ-ఎలక్ట్రా, ది ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) విద్యార్థి విభాగం సంయుక్తంగా 'భారత- సాంకేతిక దశాబ్దం అనే అంశంపై బుధవారం నిర్వహించిన ఒకరోజు చర్చాగోష్ఠిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గీతమ్ లోని ఈఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన 'సెమీకండక్టర్, ఎకోసిస్టమ్, సాఫ్ట్‌వేర్, చిప్స్ ద్వారా నడపబడుతోంది' అనే అంశంపై ప్రసంగించారు. రానున్న దశాబ్ద కాలంలో అన్ని ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ మార్కెట్ కలిసి సుమారు 5 నుంచి 10 ట్రిలియన్ డాలర్లు ఉండొచ్చని నరేంద్ర అంచనా వేశారు. ప్రతిదీ డిజిటల్ ఎనేబుల్ చేయబడిందని, మనం తాకే అనుభూతి చెందే, ఉపయోగించే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువూ సెమీకండక్టర్ పరిశ్రమపై ఆధారపడి ఉన్నాయన్నారు. పరిశ్రమకు అవసరమైన ప్రతిభ గల విద్యార్థులను ఉత్పత్తి చేయడంలో విద్యా సంస్థల ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. వర్ధమాన ఇంజనీర్లు ఈసీఈ, ట్రిబుల్ ఈ, మెకానికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ పై దృష్టి సారించాలని, మంచి భావ ప్రకటనా నైపుణ్యాలను అలవరచుకోవాలని హితబోధ చేశారు. సభాధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ.. సెమీకండక్టర్ పరిశ్రమపై మనదేశం లక్షల కోట్లను వెచ్చిస్తోందని, చిప్ తయారీ, రూపకల్పన కోసం దేశాన్ని గ్లోబల్ హబ్ గా మార్చే మిషన్‌లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని అంతా వీక్షించడంతో పాటు ఏఎండీ సీనియర్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ ఆయుష్ శర్మతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. బెంగళూరులోని పైటెక్ ఎంబెడెడ్ బృందంతో ఆన్ లైన్ ముఖాముఖిలో 'ఎంబెడెడ్ డిజైన్ సర్వీసెస్ అనుభవాలు', పరిశ్రమకు యువ ఇంజనీర్ల ఆవశ్యకతపై చర్చించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధని సెమినార్ లక్ష్యాన్ని వివరించగా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

లారీ బోల్తాపడి డ్రైవర్ మృతి

నవతెలంగాణ-దుబ్బాక



లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న మురికి కాలువలో బోల్తా పడడంతో డ్రైవర్ మృతి చెందిన ఘటన దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ శివారులో బుధవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...ఉత్తరప్రదేశ్ లోని ఆజంగర్ జిల్లా అహౌలౌలా పోస్ట్ నానూష గ్రామానికి చెందిన రమాకర్ యాదవ్ (32) హైదరాబాద్ నాచారంకు చెందిన ఫారూస్ హెవీ క్యారియర్స్ వ్యాపారి ఎండి.సోహెబ్ దగ్గర ఐదేళ్లుగా ఓపెన్ ట్రైలర్ లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట లోని కావేరి స్టీల్స్‌లో టీఎంటీ స్టీల్ బార్ లోడ్ వేసుకుని వరంగల్‌లో అన్లోడ్ చేసేందుకు ఈనెల 12న అర్ధరాత్రి ఒక్కడే లారీ నడుపుకుంటూ బయలు దేరాడు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న రహదారి పక్కనే ఉన్న మురికి కాలువలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది.లారీ క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ రమాకర్ యాదవ్ కు స్టీల్ బార్స్ గుచ్చుకుని అక్కడికక్కడే మృతి చెందాడు.బుధవారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలికి చేరుకున్న దుబ్బాక పోలీసులు క్యాబిన్ లో ఇరుక్కున్న మృతదేహాన్ని అతికష్టం మీద బయటకు తీశారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు.యజమాని సోహెబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగరాజు తెలిపారు.

యువతకు భగత్ సింగ్ స్ఫూర్తి కావాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత పనిచేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ పిలునిచ్చారు. బుధవారం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురూ సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా యువజన క్రీడోత్సవాలు, సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని యువజన సంఘం పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగత్‌సింగ్ రాజ్ గురూ సుఖ్‌దేవ్‌ల ఆశ యాలను కొనసాగిస్తూ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాపి తంగా ప్రతీ మండల కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు యెడల వనేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్,, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హుస్నాబాద్ మండల అధ్యక్షురాలు తొంధు రి రేవతి, అక్కన్నపేట మండల కార్యదర్శి బిచ్చాల శ్రీనివాస్, రజిత, తగురం స్వామి, రాయకుంట సంపత్ పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు పంపిణీ..

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబ సున్నం మంజుల, భిక్షపతి కుమార్తె సున్నం కీర్తన (అఖిల) వివాహం రామకృష్ణతో చేయుటకు పెద్దలు నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్ వాస్తవ్యులు నిమ్మల శంకర్ దాతృత్వ స్వభావంతో వధువుకు పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ మున్నూరు కాపు అధ్యక్షులు శ్రీ చందా నర్సింహులు, డాక్టర్ శ్రీ ఆకుల నరేష్ బాబు, కౌన్సిలర్ అల్వాల బాలేష్, కో-ఆప్షన్ మెంబర్ గంగిశెట్టిరాజు, సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బండ్ల స్వామి, కోశాధికారి గంగిశెట్టి నర్సింహులు, నాయిని ఆంజనేయులు, శివ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మేళాసంఘం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు బోధన చేశారు. జిల్లా కలెక్టర్‌గా పావని, సాత్విక,జిల్లా విద్యాధికారిగా మల్లికార్జున్, మండల విద్యాధికారిగా నందు, కార్తిక్, ప్రధానోపాధ్యాయులుగా హేమలత ఉపాధ్యాయులుగా అక్షయ, కీర్తన, చంద్రప్రియ, కృష్ణవేణి, హుమెర, ఆజాం, శ్రీకాంత్ రమేష్, అభిలాష్, నరేందర్‌లు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి విద్యార్థులను అభినందించి, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతలక్ష్మి, సిద్దేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల సంబురాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో బుధవారం కొత్త బస్టాండ్ వద్ద సంబురాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఆర్య వైశ్య కార్పొరేషన్ కోసం అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, కోశాధికారి పుల్లూరి ప్రకాష్, సభ్యులు నామా భాస్కర్, జూలకంటి బుచ్చిలింగం, ఆమెటి భాస్కర్, అక్షింతల మదన్ మోహన్,పుట్నాల లక్ష్మణ్, బుస్స శ్రీనివాస్ పాపిశెట్టి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కవితకు కార్పొరేటర్ల శుభాకాంక్షలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా బుధవారం భారతి నగర్, పటాన్చెరు కార్పొరేటర్లు సింధు, మెట్టు కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి కార్పొరేటర్లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బొల్లారం యాదిరెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ గంగాధర్‌ను బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ వార్డు సభ్యులు బొల్లారం యాదిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలు విషయంలో డిపార్ట్మెంట్‌కి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని చెప్పారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మునిపల్లి

మండల సర్వసభ్య సమావేశాన్ని నేడు(గురువారం) ఉదయం 10:30ని నిర్వహించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరినందన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అధికారులు సకాలంలో పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

పెండింగ్ భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 17వేలకు పైగా ధరణి భూ సమస్యలు వెంటనే పెండింగ్ లో ఉన్నాయన్నారు. అవన్నీ అత్యధికంగా సన్న,చిన్నకారు రైతులవే అన్నారు. ధరణి సమస్యలు పరిష్కారం కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్త ప్రభుత్వం ధరణిని రద్దుచేసి భూమాత పోర్టల్ తీసుకువచ్చి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకుని పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.



మునిపల్లిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మునిపల్లి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో మహాత్మ గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద విడుదలైన రూ.15 లక్షలతో మండల కేంద్రంలోని రాజనరసింహ కాలనీలో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీటీసీ విజయ సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్కువ కాలంలోనే గ్రామాలభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వెంకట్‌రెడ్డి, రేగోటి నరేష్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పటేల్, యువత అధ్యక్షులు ఎల్లాగౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, సివ్వన్న పంతులు తదితరులు పాల్గొన్నారు.



నారాయణ ఉన్నత పాఠశాలలో లీడ్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో లీడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం వల్లికుమార్, ఆర్అండ్‌డి హెడ్ సంగీత, కోఆర్డినేటర్స్ కనకరాజు, రాధిక, వనిత, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, ఏడి అశోక్ రాజ్, వి పి లు తేజస్వి, శ్వేత, ఉపాధ్యాయ బృందం తదితరులు హాజరయ్యారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి వివిధ సబ్జెక్టులతో నేర్చుకున్న అంశాలను ప్రయోగాలు ప్రాజెక్టులు చార్ట్ల రూపంలో తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి లీడ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థు లు విద్యా పట్ల అభిరుచి శ్రద్ధ నైపుణ్యాలు పెంపొందించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల హర్షం



నవతెలంగాణ-జోగిపేట

వీరశైవ లింగాయత్, లింగ బలిజ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల జోగిపేట మండలం వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. దశాబ్దాల కల సహకారం చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. నిర్ణయం పట్ల లక్షలదిమంది కుటుంబాలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సురేష్ షట్కార్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వడకపల్లిలో ఘనంగా శ్రీ సీతా రామచంద్రస్వామి, ఆంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండలం వడకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, హనుమాన్ దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం జనకంపేట గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు లలిత మల్లేష్, పాండు యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

నేటి మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని భారతినగర్ కార్పొరేటర్ సింధు అన్నారు. భారతినగర్ డివిజన్‌లోని హెచ్ఐజీ కమ్యూనిటీ హాల్ లో దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహిళ దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. నేటి మహిళలు అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతూ అత్యున్నత ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. మహిళలు తల్లిగా, సోదరిగా, భార్యగా కుటుంబంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కాలనీ మహిళలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కాలనీ అభివృద్ధికి దోహదపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ మండలి అధ్యక్షురాలు కాత్యాయని, సెక్రటరీ దాక్షాయని,కీరవాణి తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా ప్రజావేదిక సామాజిక తనిఖీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

14వ విడత సామాజిక తనిఖీలో భాగంగా మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బుధవారం నిర్వహించిన ప్రజా వేదిక సామాజిక తనిఖీ నామమాత్రంగా జరిగింది. ఈ ప్రజా దర్బార్‌లో అడిషనల్ డీఆర్డిఓ బాలరాజ్, ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ చేపట్టి.. మండలంలో పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పనుల వివరాలను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఏడాదిలో జరిగిన ఉపాధి పనులపై, నర్సరీ మొక్కలు, క్రీడా ప్రాంగణం, ఉపాధి కూలీలు చేసిన పనుల గుర్తింపు, హాజరుశాతం, డబ్బులు చెల్లింపు, ఎంత పని జరిగింది, పనులకు డబ్బులు ఎంత చెల్లించారని సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు వెల్లడించారు. పనుల్లో అవకతకల గురించి ఇంకావరకు తెలియదని మండల ఎంపీడీఓ, అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగేశ్వర్, ఇన్చార్జ్ ఎంపీడీఓ సురేష్, ఏపీఓ రంగారావు, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-మునిపల్లి

పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని కంకోల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఫేర్వెల్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అలాగే గతంలో బాస రలో సీటు సాధించిన మాదిరిగానే ఈసారి కూడా ఐఐటీలో సీటు సాధించడంతోపాటు పది ఫలితాల్లో ఉత్తీర్ణశాతం పెంచి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, ప్రధానోపాధ్యాయుడు తుకారాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న డా.ఉజ్వల్ రెడ్డి, ఎంపీపీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని కైలాసగిరి శివాలయం ఆవరణలో స్థాపించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఉజ్వల్ రెడ్డిలు పాల్గొన్నారు. బుధవారం అష్టోత్తర సహస్ర నాగదేవత మందిరంలో 1008 నాగదేవత విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీల నాయకులతో ఆర్డీఓ సమావేశం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

లోకసభ సాధారణ ఎన్నికలు - 2024 దృష్ట్యా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నారాయణ్‌ఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆర్డీవో ఎస్.అశోక్ చక్రవర్తి ఆధ్వర్యంలో బుధవారం అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... పార్లమెంట్ సాధారణ ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. ఓటర్లు మార్పులు చేర్పులు జరిగాయని స్ట్రాంగ్ బూతులు ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సి. భాస్కర్, ఎలక్షన్ డీటీ ఎస్ రాజు, రాజకీయ పార్టీలు ప్రతినిదులు, కాంగ్రెస్ బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ, బీజేపీ, ఎంఐఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట


వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో బోర్ల సమస్య ఉంటే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. పచ్చదనం పరిశుభ్రత పాటించాలన్నారు. శానిటేషన్ విషయంలో కూడా అలసత్వం వహించొద్దన్నారు. అనంతరం మండల పరిధిలోని సంగుపేట, మాసానిపల్లి గ్రామాలను సందర్శించారు. డంపింగ్ యార్డ్, నర్సరీ, వైకుంఠధమాలను పరిశీలించారు. మాసానిపల్లి గ్రామంలో డంప్‌యార్డ్ నిర్వహణ పై సంతృప్తిని వ్యక్తం చేసి, పంచాయతీ కార్యదర్శి నర్సింహా గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సౌజన్య అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వినీత్, పవన్, వీరయ్య, శివ లీల, పాపయ్య, కృష్ణ, నాగరాజు, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

16 కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు చారిత్రాత్మకం



నవతెలంగాణ-పటాన్‌చెరు

16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని చిట్కుల్‌లో గల తన క్యాంపు కార్యాలయంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ.. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాల వారందరికీ చేయూత దొరుకుతుందన్నారు. ముదిరాజ్ కులస్తుల చిరకాల స్వప్నమైన ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సమయంలో ఏఐసీసీ ఇంచార్జి దీపా దాస్ మున్షీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతోపాటు బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చలని విన్నవించడం జరిగిందన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన వారిద్దరూ స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే 16 కార్పొరేషన్ ల ఏర్పాటులో ముదిరాజ్ కులానికి సైతం కార్పొరేషన్ ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు. త్వరలోనే ముదిరాజ్ కులస్తులందరూ కోరుకుంటున్న విధంగా బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోకి మార్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుతో ముదిరాజులంతా కాంగ్రెస్ పక్షాన నిలబడాలని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 17 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ సామాజిక వర్గ పక్షాన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాములు, వెంకటేశ్, మురళి, కృష్ణ, ప్రభు, గోపాల్, అశోక్, శ్రీను, వెంకటేశ్, రాజ్ కుమార్, అంతయ్యా, కార్యకర్తలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-సంగారెడ్డి

లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ లింగ బలిజ సమాజం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా బుధవారం బసవేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగ బలిజ సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, సభ్యులు మల్లికార్జున్, అమర్, ధనుంజయ్, శ్రీకాంత్, సతీష్, వెంకట్రావు, అశోక్. వీరమణి, వినీత, వసంత, భరత్, సంగమేశ్వర్, నాగన్న, భర్తప్ప, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF HON'BLE III ADDITIONAL CHIEF JUDGE
CITY CIVIL COURT
AT HYDERABAD
O.P.No.129 of 2021

Between:
B.Sai Kumar ...Petitioner
AND
Sikendar Ramavath & others ...Respondents

TO,
P. Bheema, S/o: Denya, R/o:4-8/7, Citizen colony, Indresham, Patan cheru, Sanga Reddy District-502319 ...Respondent No.3

Please take notice that the above petitioner had filed the case against you for grant of compensation for the injuries sustained by him in motor accident and the case is posted **to 04/04/2024 at 10-30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
M.RAJESH KHANNA
Advocate
Flat No 226, Jamuna Towers
Malakpet Palton,
Hyderabad-500036.
Cell:9848260446

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో..
I.A NO. 1080/2023
IN
O.S. NO. 240/2023.

బిట్వీన్:
తమ్మిశెట్టి సుమలత.. ..వాది
V/S
1) తమ్మిశెట్టి అంకారావు
2) తమ్మిశెట్టి కోటేశ్వరరావు..
.....ప్రతివాదులు.

To,
తమ్మిశెట్టి అంకారావు S/o అంకమ్మ, హిందూ, 42 సం//లు సాఫ్ట్వేర్ ఇంజనీర్, R/o ప్లాట్ నెం. 25,KSR NRI ఆనంద నగర్ కాలనీ, బీరంగూడ, కృష్ణారెడ్డిపేట, సంగారెడ్డి జిల్లా.

పై నెంబరు దావాలోని షెడ్యూలు ఆస్తిపై తనకు ఉన్న హక్కును డిక్లేర్ చేసి తదనంతర ఇంజెక్షన్ ఇవ్వమని ఇందలి వాది ప్రతివాదులపై దావా వేసి అందులో ఇంటరీయమ్ ఇంజక్షన్ ఇప్పించవలసినదిగా IA.No 1080/2023 పిటీషను వేసి సదరు దావా నోటీసులు, I.A నోటీసులు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్ని పర్యాయములు నోటిసులు పంపించిననూ మీరు దావా మరియు IA నోటీసులు తీసుకోనందువలన ఈ పేపరు నోటిస్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరుపై కోర్టువారి ఎదుట ది.11-04-2024 న ఉదయం 10.30 గంటలకు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా తేది.11-04-2024

ఇట్లు.
జి.వి. సుబ్బారావు, కె.సాంబశివరావు,
వాది తరఫు
న్యాయవాదులు,నరసరావుపేట,
పల్నాడు జిల్లా.
Cell: 9849361434

కేంద్ర బలగాలతో గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-హవేలీఘనపూర్



హవేలిఘనపూర్, తొగిట గ్రామాల్లో స్థానిక ఎస్సై ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో బుధవారం కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం కొనసాగించడానికి ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలో విడతల వారీగా ఆయా గ్రామాల్లో కవాత్ నిర్వహిస్తామన్నారు.

ఇష్టంతో చదివి.. ఉన్నత స్థాయికి ఎదగాలి

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్

నవతెలంగాణ-వెల్దుర్తి



ప్రతీ విద్యార్థి ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అన్నారు. మాసాయిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించి.. పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రతీ విద్యార్థి చదువులో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పదో తరగతిలో 100శాతం ఫలితాలు సాధించే దిశగా ప్రతీ విద్యార్థి పట్టుదలతో చదవాలన్నారు. అనంతరం దాతల సాయంతో అందించిన పరీక్షా ప్యాడ్‌లను విద్యార్థులకు అందజేశారు. పదో తరగతిలో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు ఉన్నారు.

మహిళా ఉద్యోగిణుల పనితీరు ఆదర్శనీయం

- అదనపు కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-మెదక్

జిల్లాలో మహిళా ఉద్యోగిణుల పనితీరు ఆదర్శనీయమని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని, అనివార్య కారణాల వల్ల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించుకోవాల్సి వచ్చింద న్నారు. మహిళలు ఆర్థిక పెట్టుబడితో పాటు విద్య, ఉన్నత విద్య ఆరోగ్యపరంగా పెట్టుబడులు పెట్టి సమగ్ర అభివృద్ధి చెందాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. బాలికలను తల్లిదండ్రుల క్రమశిక్షణతో పెంచాలని



బాలికలకు ఉమ్మడి కుటుంబాల మానవతా విలువలు నేర్పించాలని, విద్యార్థి దశ నుంచి కంటికి రెప్పలా తల్లిదండ్రులు కాపాడుకో వాలన్నారు. బాలికలు, మహిళా ఉద్యోగులు రాత్రి ప్రయాణాలు చేసేటప్పుడు ఆత్మరక్షణకై భద్రత మేరకు పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు. మహిళలు, బాలికలు ఆత్మరక్షణకై ప్రమాదకరమైన పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ఆత్మవిశ్వాసం కలిగి ఉండటం కంటే శక్తివంతమైన ఆయుధం మరొకటి లేదన్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలి అనే నినాదంతో మహిళలు సహనంతో వ్యవహరిస్తే కుటుంబాలు బలపడతాయన్నారు. తద్వారా కుటుంబ సమస్యలను అధిగమించవచ్చన్నారు. మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి: సాధ్యపడుతుందని కొనియాడారు. సంస్కారం భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవుతుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. మహిళలను రక్షించడానికి షీ టీమ్స్ ఎల్లవేళలా పనిచేస్తాయని ఎటువంటి విపత్కర పరిస్థితి ఏర్పడిన పక్షంలో 100 నెంబర్ కి ఫోన్ చేసి రక్షణ పొందాలని, పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని వివరించారు. పోలీస్ శాఖలో సముచిత స్థానాలలో మహిళలే అధికంగా ఉన్నార న్నారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చూపించిన మహిళా ఉద్యోగినులకు శాలువాలు మెమెంటోలతో సత్కరించారు. ఆర్టీసీ డిఎం సుధ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగినిల ఆటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ పద్మశ్రీ, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ నిర్మల, టీఎన్జీవో అధ్యక్షులు నరేందర్, ఎస్సీ అభివృద్ధి అధికారిని విజయలక్ష్మి, జిల్లా సహకార అధికారిని కరుణ, మెప్మా పీడీ ఇందిర, ఇమ్యునైజేషన్ అధికారి మాధురి, డిఎం ఆర్టిసి సుధ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని చిట్టోజిపల్లి గ్రామ సమీపంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇబ్రహీంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త కిషన్‌రావు దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త గోల్కొండ కృష్ణవేణి దేశముఖ్, ధర్మకర్త కిషన్ రావు దేశముఖ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ ఎంపీపీ తీగల వెంకట్ గౌడ్, చిట్టోజిపల్లి మాజీ సర్పంచ్ మడిగెల సత్యనారాయణ, గొండ స్వామి, లాలా గణేష్, నదీమ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో సెన్సిటైజేషన్ ఓరాయంటేషన్ ప్రోగ్రాం



నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్యానల్ లాయర్స్‌తో బుధవారం సెన్సిటైజేషన్/ ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించినట్టు సీనియర్ సివిల్ చర్చ్ జితేందర్‌తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లాయర్లకు, ప్యానల్ లాయర్స్ కు చైల్డ్ రైట్స్, విమెన్ యాక్ట్స్, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, యాసిడ్ అటాక్స్, నాల్స స్కీమ్ ఫర్ ఉమెన్, లీగల్ సర్వీసెస్ టు విక్టిమ్ ఆఫ్ యాసిడ్ అటాక్స్, ప్యానల్ లాయర్స్ యొక్క డ్యూటీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ విధులు ఇతర అంశాల పైన శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రజీమున్ని సా బేగం, రామశర్మ, సిద్ధాగౌడ్, సిద్దిరాములు, కరుణాకర్, న్యాయవాదులు శ్రీపతి రావు, దుర్గా రెడ్డి, శారద, సురేష్ కుమార్, బాలయ్య, ఇతర ప్యానల్ లాయర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలనా దినోత్సవం

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండలంలోని పరది నాగసానిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలనా దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా మహేష్, ప్రధానోపాధ్యాయులుగా నందిని, ఫిజికల్ డైరెక్టర్‌గా కార్తీక్, ఉపాధ్యాయులుగా మనిషా, మానస, అర్పిత్, యశ్వంత్, ఉపేందర్, ప్రవీణ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నాగరాజు శర్మ, జ్యోతి ఈ కార్యక్రమాన్ని పరిశీలించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ-కొల్చారం

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామ శివారు మంజీరా వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని కొల్చారం పోలీసులకు అప్పగించారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం సిద్దిరాములు తన ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని నమ్మదగిన సమాచారం రావడంతో.. దాడిచేసి పట్టుకున్నట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు.

జాతీయస్థాయి క్రీడల్లో సంజు ఉత్తమ ప్రతిభ



నవతెలంగాణ-మెదక్‌టౌన్ : మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ. తృతీయ సంవత్సరం చదువుతున్న కేతావత్ సంజు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తరపున పాల్గొన్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. సంజు గతంలో కూడా జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ఎన్నో పథకాలు సాధించి కళాశాలకు వన్నెతెచ్చాడన్నారు. ఈనెల 9, 10 తేదీల్లో నాందేడ్ లో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో భాగంగా 10కే లో పాల్గొని కొద్దిపాటి తేడాతో ద్వితీయ స్థానాన్ని కోల్పోయాడన్నారు.ఈ సందర్భంగా కేతావత్ సంజును అధ్యాపకులు డాక్టర్ ఆకుల సుధాకర్, వెంకటేశ్వర్లు, డాక్టర్ దినకర్, డాక్టర్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ శరత్ రెడ్డి అభినందించారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్సీ

నవతెలంగాణ-హవేలీఘనపూర్

మండల పరిధిలోని కుచన్‌పల్లి గ్రామంలో పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ పంచాయతన నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 11న పుణ్యాహవాచనం మహామంత్ర హెూమంతో ప్రారంభమైన ప్రతిష్ఠోత్సవాలు మూడు రోజులపాటు వేదమంత్రాల మధ్య వేద పండితులు వైభవం నిర్వహించారు. భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల వేణు శర్మ కరణం మధుసూదన్ నేతత్వంలో నిర్వాహకులు ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చీనూరి నారాయణరెడ్డి, కొంపల్లి సుభాష్ రెడ్డి ,కరణం రామకష్ణ, బట్టు రామరాజు, శ్రీనివాస్ రెడ్డి



గ్రామంలోని యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను అందించాలి

- ఎమ్మెల్యే సునీత రెడ్డి
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థులకు మానవ విలువలతో కూడిన విద్యను అందించాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం నర్సాపూర్ పట్టణంలోని అక్షర స్కూల్ వార్షికోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై మాట్లాడారు .విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల చదువుల విషయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అక్షరాలు స్కూల్ చైర్మన్ రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,మున్సిపాల్ చైర్మన్ అశోక్ గౌడ్, కౌన్సిలర్ సరితా ఆంజనేయులు, ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

- జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది

నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించాలంటే అది చదువుతోనే సాధ్యం అవుతుందని.. కాబట్టి విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని బుల్లితెర నటుడు జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలోని మక్క రాజుపేటరోడ్‌లో గల బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో గీత హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ బివి ప్రసాద్, వంశీ, ప్రిన్సిపాల్ కల్పన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బుల్లితెర నటుడు జబర్దస్త్ కమెడియన్ హైపర్ ఆది ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల బృందం హైపర్ ఆదికి పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. విద్యార్థులు చేసినా నృత్యాలు, నైపుణ్యాలను, ప్రతిభలను చూసి సంతోషి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 100శాతం ఉత్తీర్ణత సాధించి గురుదక్షిణగా ఇవ్వాలన్నారు. తాము కూడా ఏడో తరగతిలో ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించానని, పదో తరగతిలో టాప్, ఇంటర్మీడియట్లో కూడా మెరిట్ సాధించానన్నారు. బీటెక్‌లో 80శాతం మార్కులు సాధించినట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ బుల్లితెర, జబర్దస్త్ కాక చాలా ప్రోగ్రామ్స్‌లో నటిస్తున్నానని, అలాగే చాలా సినిమాల వరకు నటించినట్టు చెప్పారు. ప్రతి ఒక్కరు సమాజంలో రాణించాలంటే బాగా కష్టపడి



చదవాలని, అలాగే చదువుతోపాటు క్రమశిక్షణ కూడా విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని, సమయపాలన పాటించి చక్కగా చదువుకోవాలన్నారు. మంచి ఫలితాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే పదవ తరగతిలో ఎంతమంది విద్యార్థులు మంచి మెరిట్ తో పాస్ అవుతారో వారిని శ్రీదేవి డ్రామా కంపెనీ ప్రోగ్రాంలో కనిపించేలా చేస్తానన్నారు. ప్రస్తుత గీత పాఠశాల కరస్పాండెంట్ బీవీ ప్రసాద్ తమకు సొంత బంధువని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, సలహాదారు ప్రసన్న, శరణ్య ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

నవతెలంగాణ-మెదక్‌టౌన్

రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించిన కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో మెదక్ జిల్లా కుమ్మర ఎంప్లాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ.. కుమ్మర శాలివాహన సంఘం భవనం కోసం జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలన్నారు. కుమ్మర్లను బీసీ బీ నుంచి బీసీ ఏకి మార్చితే ఉద్యోగ అవకాశాలతో పాటు తమ పిల్లల చదువులకు ఉపయోగపడుతుందన్నారు. 50 ఏండ్లు నిండిన కుమ్మర్లకు



పెన్షన్‌తో పాటు ప్రమాద బీమా అందించాలని కోరారు. కుమ్మర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, రాములు, అనురాధ, అనిత, మానస, సంగం నాయకులు సిద్దిరాములు, శ్యామ్, తిరుపతి, నర్సింలు, ఆంజనేయులు, చిరంజీవి, మహంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర సాధనతోనే విజయం సాధ్యం

నవతెలంగాణ-దౌల్తాబాద్: అలుపెరుగని శ్రమ, నిరంతర సాధనతోనే విజయం దరి చేరుతుందని దౌల్తాబాద్ ఎంఎ పీ గంగాధరి సంధ్య, ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలో శౌరిపూర్ గ్రామానికి చెందిన యువ కవి, జర్నలిస్ట్ చెన్న రాజు ఇటీవల వెలువడిన గురుకుల ఉపాధ్యాయ ఫలితాలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పోటీ ప్రపంచంలో ఉద్యోగం సంపాదించడం గొప్ప విషయమన్నారు. ఈ విజయం పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వారికి స్ఫూర్తిని కలిగిస్తుందని పేర్కొన్నారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా లక్ష్యం పైన దృష్టి నిలిపితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చునన్నారు. రాజు విద్యాభ్యాసం ఒకటవ తరగతి నుంచి ఐదో తరగతి వరకు తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాల, ఆరో తరగతి నుంచి



పై చదువులు సిద్దిపేట ప్రభుత్వ విద్యా సంస్థల్లో కొనసాగించి ఈ విజయం సాధించడం సంతోషకరమన్నారు కవి జీవితంలో చెట్లతో మూగజీవాలతో మాట్లాడుతున్న సంభాషణాన్ని కవిగా మానవాళికి నిదర్శనంగా నిలిచాడన్నారు. జర్నలిస్టుగా ఎవరి మనసు నొప్పించకుండా ప్రతి అక్షరం ప్రజల పక్షమై వారి బాధలను తన బాధలుగా మార్చుకొని జర్నలిగానికి నిలువెత్తు రూపం అన్నారు. ఈ కార్యక్రమం లో సూరంపల్లి మాజీ ఎంపీటీసీ సత్యం, నాయకులు రవీందర్, పడాల సత్యపాల్,బాలరాజ్ జర్నలిస్టులు శంబులింగం, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-పాపన్నపేట



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పద్మశాలీ సంఘానికి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల పాపన్నపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్ నేత బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల కలను రేవంత్ రెడ్డి సర్కారు నిజం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పద్మశాలి సంఘం నాయకులు ఏకతాటిపై నిలబడి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సంఘం సమస్యలు కులసంఘం సమస్యలు ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పడిగే కృష్ణ, బద్దపురం సంగమేశ్వర్,పోల శ్రీనివాస్, శివశంకర్, తూర్పు రమేష్,కల్లేటి యుగంధర్,పల్లె రాజు, పల్లె లక్ష్మణ్, తూర్పు రాజు,యాదగిరి, తూర్పు రాములు తదితరులున్నారు.

వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ- కౌడిపల్లి

వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని నాయకులు చల్లా శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని శతాబ్దాల కల నెరవేరిందన్నారు. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెల్పినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీరశైవ లింగాయత్ ల శతాబ్దాల కల నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి ఋణపడి ఉంటామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కొల్చారం

నేటి(గురువారం) ఉదయం11గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో లక్ష్మీ నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో పాల్గొనాలని సూచించారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు.. 9వ తరగతి విద్యార్థులు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల నోడల్ ఆఫీసర్, పాఠశాల హెచ్ఎం నీరజ పర్యవేక్షణలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి తొలిమెట్టు లాంటిదని, తొలిమెట్టు విజయవంతంగా ఎక్కితే, అనుకున్న లక్ష్యం వైపు ముందడుగు వేయవచ్చన్నారు. మంచి ఫలితాలు సాధించి, విద్యార్థులు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రఘుపతి, రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, భవాని, రాధా, సరస్వతి, రమ, శారద, శ్రీవాణి, వెంకటేష్, ఈశ్వరయ్య, చక్రధర్, లలిత, శృతి,సత్తయ్య, రమేష్, పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT: MEDAK
O.S. NO. 482 OF 2023
Between:-
Vanam Pochaiah & 2 others
... Plaintiffs
AND
The Tahsildar Medak, & 3 others
... Defendants
TO WHOMSOEVER IT MAY CONCERNED (DEFENDANT NO.4)
Take notice that the plaintiffs have filed the above Case for declaration to declare them as legal heirs/successors of the Late. Vanam Ramaiah S/o. Late. Guruvaiah And Late. Vanam Durgamma W/o. Late. Ramaiah, Both are R/o. Medak town, if any person or persons will have any succession, right, objection they will appear and report the same before the above court at sharp 10.30 AM as the case is posted on 19-03-2024 for their appearance/ objections. Failing which the matter will decided on its merits.
//BY ORDER OF THE HON'BLE COURT//
Hence, this notice.
Sd/-
G. Laxman Kumar
Advocate,
H. No. 1-6-81/1/B,
Back side of Sangam Theatre,
J.N Road, Medak-502110
Date: 14-03-2024
Place: Medak

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSION JUDGE CUM-MOTOR VEHICLE ACCIDENT TRIBUNAL JUDGE, AT MEDAK.
M.V.O.P. NO. 5 OF 2019
Between:
R. Ramesh
....Claimant
AND
A. Ramesh Goud ad 2 others
....Respondents
//BY ORDER OF THE IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSION JUDGE CUM-MOTOR VEHICLE ACCIDENT TRIBUNAL JUDGE, - AT MEDAK.//
To
1.
MD. Kuthubuddin, S/o. Gouseuddin Aged about 66 years, Occ: Agriculture, R/o. Pitlambase, Medak Town, Mandal & District Medak.
I am giving notice on behalf of my client i.e. Rangeri Rmesh, S/o. Vijjaiah, aged about 31 years, Occ: Agriculture, R/o. Thonigandla Village, Mandal Ramayampet, District Medak,., He filed Accident OP against above Respondent and two others.
I am giving notice through Paper Publication to above person namely MD. Kuthubuddin, You or through your counsel appear before this Hon'ble Court on 15-03-2024 at 10: 30 A.M. before the Hon'ble Court.
Hence this Notice
A.Ravinder,
Advocate, Medak
Enrl.No.AP/750/1992
Date: 13-03-2024
Place: Medak.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: AT MEDAK :
G.W.O.P NO. 2 OF 2024
BETWEEN:
Barrenkala Suresh, S/o. Barrenkala Kashiram, Aged about 25 years, Occ: Agriculture, R/o. H.No. 2-26, Moosapet Village, Mandal Shankarampet-A, District Medak.
Presently residing at H.No. 5-9, Gummadidal Village, Jinnaram Mandal, District Sangareddy.
.....Petitioner
AND
1. A.P.G.V.B Shankarampet-A Branch, Mandal Shankarampet-A, District Medak.
3. To whomsoever it may concern
...Defendants
//BY ORDER OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE COURT MEDAK//
To
To whomsoever it may concern
...Defendant
I am giving Public notice on behalf of my clients i.e. Barrenkala Suresh, S/o. Barrenkala Kashiram, aged about 25 years, Occ: Agriculture, residence of H.No.2-6, Moosapet Village, Mandal Shankarampet-A, District Medak, Presently R/o. H.No. 5-9, Gummadidal Village, Jinnaram Mandal, District Sangareddy., He filed G.W.O.P. as to appoint Petitioner as guardian of Minor Children namely Chandupatla Dinesh Kumar S/o. Late Chandupatla Ramesh.
I am giving notice through Paper Publication any person interest in the above case to appear person or though your counsel appeared before this Hon'ble Court on 26-03-2024 at 10: 30 A.M.
Hence this Notice
A. RAVINDER,
Advocate, Medak
Date: 13-03-2024
Place: Medak.

కొమురవెల్లి నుండి కొండపోచమ్మకు వెళ్లే రోడ్డుకు మరమత్తు చేయాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి నుంచి కొండపోచమ్మ కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సీపీఐఎం మండల నాయకులు తేలు ఇస్తారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం పార్టీ కార్యకర్తలతో కలిసి రోడ్డును పరిశీలించారు. అనంతరం ఇస్తారి మాట్లాడుతూ అయినాపూర్ నుంచి కొండపోచమ్మ కు వెళ్లే రోడ్డును ఇటీవలే నిర్మాణం చేపట్టారన్నారు. కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో గుంతల మయంగా మారిందన్నారు. దీంతో పాటు తపస్‌పల్లికి వెళ్లే రోడ్డు కూడా పూర్తిస్థాయిలో దెబ్బతిని కంకర తేలిందని, దీని నిత్యం ద్విచక్ర వాహనా దారులు అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే ఈ రెండు రోడ్లను నిర్మాణం చేపట్టకపోతే సీపీఐఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆర్అండ్‌బీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ సీపీఐఎం గ్రామ కార్యదర్శి కానుగుల రాజు, నాయకులు సున్నం యాదగిరి, సుక్క ఎల్లయ్య , అల్లే స్వామి ఉన్నారు.

గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

అర్హులైన లబ్ధిదారులు గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగర రవి కోరారు .బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారుల నుండి ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన లబ్ధిదారులు మున్సిపల్ పరిధిలోని ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో మండల పరిధిలోని ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నాడన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల ఉపాధ్యక్షులు కద్దూరి నరేందర్ రెడ్డి ఉన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తేనే ఎమ్మెల్యేగా నాకు సంతోషం

- ఉచిత ప్రయాణంతో దేవాలయాలలో భక్తుల తాకిడి
- రూ.18.50 కోట్ల వ్యయంతో పనులకు శంకుస్థాపన
- తాగు నీటి కోసమే 3.5 కోట్లు మంజూరు
- 25 కోట్ల మంది ఉచితంగా ప్రయాణం







నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగు నీటిని అందించినప్పుడే హుస్నాబాద్ ఎమ్మెల్యేగా నాకు సంతోషమని రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి రూ .18.50 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, మురుగుకల్వల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందే రాజకీయాలనీ, ఎన్నికల తరువాత రాజకీయాలు లేవని అంతా కలిసి ఉంటారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే పొన్నం ప్రభాకర్ అని మీ ఎమ్మెల్యేగా గౌరవాన్ని తీసుకొస్తానని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనంతో ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానన్నారు. హుస్నాబాద్‌లో ఎమ్మెల్యేగా గెలవగానే తాగు నీటికి ప్రాధాన్యత ఇస్తూ, రెండు నెలల ముందే అధికారులతో సమీక్షించి హుస్నాబాద్‌కు తాగునీటి కోసమే రూ.3.5 కోట్లు మంజూరు చేశానన్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమ్యాస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నా శాఖ పరిధిలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో దేవాలయాలలో భక్తుల తాకిడి పెరిగిందన్నారు. ఇటీవలే ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించామని మరో వెయ్యి బస్సులు వస్తున్నాయన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ ను 250 పడకలకు పెంచుతామన్నారు. ప్రియాంక గాంధీ హామీ మేరకు హుస్నాబాద్‌కి త్వరలోనే మెడికల్ కాలేజీ వస్తుందన్నారు. హుస్నాబాద్ ప్రజలకు ఉచిత వైద్యం అందించడం కోసం హైదరాబాదు హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒకరిని నియమించినట్లు తెలిపారు.

కళాశాలలను సందర్శించిన మంత్రి

ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని మంత్రి సందర్శించారు. వసతి గృహంలోని సమస్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్‌తో పాటు నీటి సమస్య, వీధి దీపాల సమస్య ఉందన్నాని విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. అధికారులతో మాట్లాడి అక్కడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని పరిశీలించారు. కళాశాల భవనం పూర్తయినప్పటికీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. డిగ్రీ కాలేజీ నూతన భవనం లోకి షిఫ్ట్ చేయాలని అధికారులు ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, సిద్దిపేట జెడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ఆర్డీఓ బెన్ షాలేం, ఎంపీపీ లకావత్ మానస, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగమే దేశానికి రక్ష



నవతెలంగాణ-తొగుట

స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పునాదిగా ఏర్పడ్డ భారత రాజ్యంగమే దేశానికి రక్ష అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావు పేట జెడ్పీ పాఠశాలలో భారత రాజ్యాంగం పై డీబీఎఫ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, జెండర్, రంగు, ప్రాంతం పేరుతో తేడాలు చూపించవద్దని హితవు పలికారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి జ్ఞానాన్ని పొందాలన్నారు. భారత రాజ్యాం గం పై అవగాహన పెంచుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, గ్రామ నాయకులు జీడిపల్లి రాంరె డ్డి, వడ్డె కిష్టయ్య, జర్నలిస్టు పాతరాజు రవిందర్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలి



నవతెలంగాణ- సిద్దిపేట

ఆదర్శ పట్టణంగా నిలుస్తున్న సిద్దిపేటలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించల్సిన అవసరం ఎంతైనా ఉంది. అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనం నిర్మించినా రెసిడెన్షియల్ భవనం పేరిట అనుమతి తీసుకొని కమర్షయల్ భవనంగా నిర్మాణం చేస్తున్నా అనుమతులు లేకుండా సెల్లార్లు ఏర్పాటు చేస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తేనే స్పందిస్తారా అంటూ పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో 43 వార్డులుండగా లక్షకు పైగా ప్రజలు నివాసిస్తున్నారు. అపార్ట్‌మెంట్లు, భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. వ్యాపారాల నిమిత్తం పెద్ద పెద్ద షోరూంలు వెలుస్తున్నాయి. అయితే వీటి నిర్మాణాలు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు జరగాల్సి ఉండగా పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. పట్టణంలోని మెదక్ రోడ్డులో ఓ యజమాని ఇంటి నిర్మాణం కోసం అనుమతి తీసుకుని ప్రస్తుతం వ్యాపార సముదాయాల నిర్మాణం కొనసాగుతుంది. అనుమతి తీసుకున్న దానికి భిన్నంగా వ్యాపార సముదాయం నిర్మించినా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. బఫర్ జోన్‌లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గణపతి కుంటను అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్లు చర్చించి వాటిని తొలగించాలని తీర్మానం చేసిన తర్వాతనే, మున్సిపల్, రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించారని తీర్మానం చేసే వరకు అధికారులు ఏం చేస్తున్నారని ప్రజల ప్రశ్నిస్తున్నారు. గతంలో ఎర్ర చెరువు ప్రాంతంలో కూడా అక్రమ నిర్మాణాలు జరిగాయని, అధికారులకు ఫిర్యాదు చేస్తేనే వాటిని తొలగించారు. ఇలా అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా నిలిచిన సిద్దిపేటను, నిర్మాణ విషయంలలో కూడా ఆదర్శంగా నిలపాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా తక్కువ విస్తీర్ణంలో స్టీల్ట్ ఏరియా పేరిట అనుమతి తీసుకొని సెల్లార్, బహుళ అంతస్తులు నిర్మిస్తున్నా ఇండస్ట్రియల్ జోన్‌లో ఇతర వ్యాపారాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో విమర్శపాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వార్డుల్లో పర్యటించి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అక్రమ కట్టడాలపై చర్యలు తప్పవు

ప్రసన్న రాణి, మున్సిపాల్ కమిషనర్

అక్రమ కట్టడాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు చేపడుతాం. ఇటీవల అనధికార నిర్మాణాలను తమ దృష్టికి రాగానే పరిశీలించి తొలగించాం. ప్రజలు తప్పని సరిగా అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి.

చిరుధాన్యాల సాగును సందర్శించిన మండల వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలోని ఆలీరాజ్‌పేట గ్రామంలో కారిటాస్ ఇండియా వారి ఉజ్వల సౌజన్యంతో సాగు చేస్తున్న చిరు ధాన్యాల పంట అయిన సజ్జ, జొన్న, కొర్రలు సాగును మండల వ్యవసాయ అధికారి వసంతరావు బుధవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. చిరు ధాన్యాలు పోషక విలువలలో దాదాపు గోధుమలతో సరి తూగుతాయన్నారు. ఎక్కువ పీచు పదార్థాలు కలిగి ఉంటాయి కాబట్టి చిరుధాన్యాలు అరుగుదలకు, మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఎంతో మేలు చేస్తామన్నారు. చిరుధాన్యాల్లో పిల్లలకు, వృద్ధులకు కావలసిన పోషకాలు ఎక్కువగా ఉంటాయన్నారు. చిరుధాన్యాలు తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో పండుతాయన్నారు. చీడపీడలు తక్కువగా ఆశిస్తాయన్నారు. రైతులందరూ తప్పని సరిగా కొద్దిపాటి విస్తీర్ణంలోనైనా చిరుధాన్యాలు సాగుచేసుకొని ఆరోగ్యం, ఆదాయం పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్శనలో ఆయన వెంట వ్యవసాయ విస్తీరణాధికారి శరణ్య, రైతులు రాగుల కిష్టయ్య కరుణాకర్, శ్రీహరి, కరుణాకర్ రెడ్డి, రాములు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

- జిల్లాలో పరీక్షలు రాయనున్న 13,987 మంది విద్యార్థులు
- ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ కు వేర్వేరుగా పరీక్షలు
- ఒక్క నిమిషం నిబంధన: డీఈఓ శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 80 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 09.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 371 పాఠశాలల నుండి 13987 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. బాలురు 7036 మంది, బాలికలు 6951 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. ఒకసారి ఫెయిల్ అయిన వారిలో బాలురు ముగ్గురు, బాలికలు ముగ్గురు కూడా పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1, 2న జరిగే ఒకేషనల్ పరీక్షలకు 18 సెంటర్లలో బాలురు 790 మంది, బాలికలు 871 మంది, కలిపి 1661 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉందన్నారు. విద్యార్థులు 9 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో ఇచ్చే ఓఎంఆర్ షీటును ఒకసారి సరిచూసుకోవాలని తెలిపారు. 80 పరీక్ష కేంద్రాల్లో 58 ప్రభుత్వ, 22 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులనే ఇన్విజిలేటర్‌గా ఉపయోగించుకుంటున్నామన్నారు. విద్యార్థులకు సెంటర్లలో అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచినీరు, ఫ్యాన్, ఫర్నిచర్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో హాల్ టికెట్లు చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని సూచించారు. విద్యార్థులు ఆన్లైన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకొని పరీక్షలు రాయవచ్చని తెలిపారు. గతంలో ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ఒకే రోజు పరీక్షలు జరిగేవని, ఈ సారి మాత్రం ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలు వేరువేరు రోజులలో జరుగుతాయని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతిరోజు 9 గంటల 15 నిమిషాలకు సీసీ కెమెరాల ముందే పరీక్ష పేపర్‌ను ఓపెన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఏ ఒక్కరికి కూడా పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతులు లేదన్నారు. పరీక్షల నిర్వహణ కోసం స్టోరేజ్ పాయింట్ల సంఖ్య 23, ఏడుగురు కస్టోడియన్స్, ఏడుగురు రూట్ ఆఫీసర్లు, 80 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 80 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 46 మంది స్టోరేజ్ పాయింట్ సంరక్షకులు, 789 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ యాదవ రెడ్డి, ఏసీజీఈ లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు సీఎం చిత్రపటాలు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత రెడ్డి చిత్రపటాలను పెట్టాలని కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్, మండలాధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, కొంగర రవి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ శ్యామలకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నా ప్రభుత్వ కార్యాలయాల్లో కొత్త సీఎం ఫోటోలు లేకపోవడం విచారకరమన్నారు. మున్సిపాలిటీ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలను తప్పని సరిగా పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్ ముదిరాజ్ ఉన్నారు.

హక్కులు, బాధ్యతల పై అవగహన పెంపొందించుకొవాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలపై సైతం అవగాహన పెంపొందించుకొవాలని దౌల్తాబాద్ మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ శిరీష అన్నారు. భారత రాజ్యాంగం పై డీబీఎఫ్ అధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటిలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు బుధవారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ హక్కులతో పాటు బాధ్యతలను పాటించాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ మాట్లాడుతూ విద్య నిరాకరించి బడిన మహిళలకు, అణగారిన వర్గాలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలని భారత రాజ్యాంగం అమలు చేయడంతోనే చదువుకునే హక్కు వచ్చిందన్నారు. అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా చదువుల్లో రాణించినప్పుడే దేశం సురక్షితంగా ఉంటుందన్నారు. బాలికల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

అంబేద్కర్, పూలే ఆశయాలను నెరవేర్చండి



నవతెలంగాణ-కొండపాక

సమాజంలో మనుషుల్ని మనుషులుగా గుర్తించబడడం కోసం తమ విలువైన జీవితాల్ని త్యాగం చేసిన మహానుభావులు బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావ్ పూలెల ఆశయ సాధనకై ప్రతి పౌరుడు కంకణం కట్టాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ పిలుపు నిచ్చారు. బుధవారం కుకునూర్‌పల్లి మండలంలోని మంగోల్ గ్రామంలో పూలే - అంబేద్కర్ వారసుల చైతన్య రథయాత్రకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఒకప్పుడు విప్లవోద్యమాలకు పురిటి గడ్డ అయిన మంగోల్ గ్రామం నుండి రథయాత్రను ప్రారంభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలో నిరాదరణకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణ నిరుపేదలను ఏకం చేస్తూ వారి హక్కుల పరిరక్షణ కోసం రథయాత్రను కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ యాత్ర ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయుల కళ్ళు తెరిపించడానికి ఎంతో దోహదపడుతుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బహుజన వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి అంబేద్కర్, పూలె వారసులుగా నిర్వహిస్తున్న ఈ రథయాత్ర, రాజ్యాంగ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు. బహుజన ఉద్యమకారుడు తుమ్మ శ్రీనివాస్ నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో గజ్వేల్ జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎన్నెల్లి సురేందర్, మంగోల్ మాజీ సర్పంచ్ పుల్లోజు కిరణ్ చారీ, మాల జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ మన్నే కృపానందంకుకునూర్, మండల అధ్యక్షులు దేవి నర్సింలు, జర్నలిస్ట్ నాయకులు దేవి అరవింద్, గ్రామ అధ్యక్షులు తాడెం అనిల్, జగదేవ్పూర్ మండల అధ్యక్షులు తలారి శివలింగం, జిల్లా నాయకులు గాలెంక శ్రీనివాస్, బైరం రమేష్, పోతుల కిషన్,శ్రీకాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

సమాజ హితమే లయన్స్ క్లబ్ లక్ష్యం

- డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ లక్ష్మి



నవతెలంగాణ-సిద్దిపేట

అంతర్జాతీయ స్థాయిలో సమాజ హితమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ మాత్రమేనని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ లక్ష్మీ అన్నారు. మంగళవారం రాత్రి సిద్దిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం, 51వ చార్టర్ నైట్ కార్యక్రమం పురస్కరించుకుని పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఎంతోమంది పేదవారు ఉన్నారని, వారికి ఏదో రకంగా చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ సేవా కార్యక్రమాలు అందించేందుకు లయన్స్ క్లబ్‌లలో చేరికలను పెంచుకోవాలన్నారు. ప్రత్యేక అతిథి దుర్గవాణి సురభి, లయన్ జి.ఆర్. సూర్యరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పురుషులకు దీటుగా ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, డిస్ట్రిక్ట్ గవర్నర్, సిద్దిపేట క్లబ్ వరకు మహిళలకే ప్రాతినిధ్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ అమర్నాథ్ రావు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంప రమేష్, రీజియన్ చైర్ పర్సన్ రాధాకృష్ణ, జోన్ చైర్ పర్సన్ జిల్లా రమేష్ లు మాట్లాడారు. పోల్కంపల్లి జయంతి, మరుమాముల శ్రీమయి, అంబటి కనకవ్వ, మరుమాముల చిన్మయి, ఐలేని రజిత, గుర్రం స్వప్న, పుల్లూరు లక్ష్మి, కోటగిరి రమాదేవి, నారోజు ముక్తేశ్వరి, ఆశ శ్యామలాదేవి, ధర్మ వెన్నెల మేమెంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్నకోడూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.25 వేల విలువ చేసే 300 మధ్యాహ్నం భోజనం ప్లేట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మ య్యకు అందించారు. అంతకు ముందు లయన్ మెల్విన్ జోన్స్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట క్లబ్ ప్రెసిడెంట్ జ్యోతి, కార్యదర్శి నిర్మల, కోశాధికారి గంప సుధా, క్లబ్ ప్రతినిధులు కొమురెల్లి శేఖర్, రమేష్, నారాయణ, సత్యం, సురేష్ కుమార్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పంతం రవీందర్, సుమ, జోజి, కిషోర్, చందు,రామ్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటన పట్ల హర్షం



నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్యవైశ్య మహాసభ కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రివర్గం ఆమోదం తెలపడం సంతోషకరమని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, మహాసభ కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ అన్నారు. బుధవారం పట్టణంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమన్నారు. కార్పొరేషన్ పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించలని కోరారు. ఆర్యవైశ్యులకు ఎవరూ న్యాయం చేస్తారో వారికి తప్పకుండా ఆర్యవైశ్యుల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గుజ్జ చంద్రశేఖర్, కోశాధికారి చింతా రాజేంద్ర ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప కృష్ణమూర్తి, సేవాదళ్ నాయకులు కటకం మౌనయ్య, మర్యాల వీరేశం, అవోప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత కిషోర్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి, వాసవి క్లబ్ సిద్దిపేట అధ్యక్షులు చేకిలం రవి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పుల్లూరు సుష్మ, వాసవి క్లబ్ క్యాబినెట్ ట్రెజరర్ పుల్లూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారులు ప్రోటోకాల్ పాటించాలి



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పరంగా నిర్వహించే పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు ఫోటో కాల్ పాటించకుండా పనులు ప్రారంభిస్తున్నారని ఎంపీపీ తాండ పాండు గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో మండల సర్వసభ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన నివేదికలను సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సర్పంచుల పదవి కాలం ముగియడంతో వారి స్థానంలో ప్రభుత్వం నియమించిన ప్రత్యేకాధికారులు పంచాయతీల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటి విషయంలో ఆటంకం లేకుండా అధికారులు ప్రజలకు సక్రమంగా నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మన ఊరు మన బడి పథకం కింద పాఠశాలలకు మంజూరైన పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. చేసిన పనులకు నిధులు విడుదలయ్యేలా చూడాలని కోరారు. ఎస్ఆర్ఈజీఎస్ ద్వారా వేసిన సీసీ రోడ్లు, పెండింగ్ బిల్లుల విషయంలో జాప్యం జరగకుండా నిధులు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పలగూడెంలోని చెరువు రాష్ట్రంలో అన్ని చెరువుల నిండుతున్న ఆ చెరువు నిండడం లేదని నీటిపారుదల శాఖ అధికారులపై వైస్ ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. ఇకనైనా చెరువు నింపడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సమస్యలు ఏమున్నా రైతులకు ఇబ్బంది కలగకుండా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఎంపీడీవో అఫ్జరోద్దీన్, తహశీల్దారు చంద్రశేఖర రావు, డిప్యూటీ తాహశీల్దారు భాగ్యరేఖ, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి, విద్యుత్ అధికారి సుధీర్, ఎంపీ ఓ రాజలింగం, సూపరిండెంట్ ప్రభాకర్, వివిధ శాఖల అధికారుల, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో మల్లన్న సాగర్ కాలనీలో పల్లె పహాడ్ గ్రామంగా మల్లేశం ఆదిలక్ష్మిల కుమార్తె వివాహానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయకుమార్ హాజరయ్యారు. బుధవారం జరిగిన వివాహంలో పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమ్ము మల్లేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



నవతెలంగాణ-వర్గల్

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని గౌరారం గ్రామ శివారులో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గజ్వేల్ గ్రామానికి చెందిన ఆండాళ్ (60) సింగాయపల్లి గ్రామంలో తన కూతురు వద్ద నివాసం ఉంటూ గౌరారం లోని ఓ రెస్టారెంట్‌లో పనిచేస్తుంది. బుధవారం రోజున ఉదయం ఇండియాన్ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు పక్క నుండి నడుచుకుంటూ వెళ్తుండగా సిద్దిపేట వైపు నుండి వచ్చే భారీ వాహనం ఆండాళ్‌ని వేగంగా 'ఢీ' కొట్టడంతో తలకు బలమైన గాయాలు తగిలి రక్తస్రావం జరగడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలు కూతురు రామదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు.

తిమ్మారెడ్డి పల్లి పాఠశాలలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి, మంగోల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా శ్రీకరి, ఎంఈఓగా గణేష్, ప్రధానోపాధ్యాయులుగా నిహారిక, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాలను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ సందర్శించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాములు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-అక్కన్నపేట

మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు రాష్ట్రంలో మొట్ట మొదటిసారి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మున్నూరు కాపు అక్కన్నపేట మండల కో-ఆర్డినేటర్ ఈసంపల్లి శ్రీకాంత్ బుధవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మున్నూరు కాపు కులస్తులను కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మున్నూరు కాపుల్లో చాలామంది పేదవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఈ కార్పొరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

సూరజ్ పోర్టర్‌ను ప్రారంభించిన మోడీ



- ఐఐటీహైదరాబాద్‌లో పాల్గొన్న గవర్నర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సామాజిక అభ్యున్నతి, ఆధారిత ప్రజా సంక్షేమం కోసం పీఎం-సూరజ్ పోర్టర్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. బుధవారం వర్చువల్‌గా దేశ వ్యాప్తంగా 510 జిల్లాలను అనుసందానం చేస్తూ పీఎం సూరజ్ పోర్టన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఐఐటీహైదరాబాద్(కంది)లో రాష్ట్ర గవర్నర్ తమిలిసై సౌందర్ రాజన్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి, ఐఐటీ డీన్ చంద్రశేఖర్ శర్మ, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్‌బీఐ సీజీఎం రాజేష్‌కుమార్, కెనరా బ్యాంకు డీజీఎం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిలిసై సౌందర్ రాజన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ నిత్యం ఏదో ఒక లబ్ధిదారులతో వివిద పథకాలపై మాట్లాడుతూ వారిని పథకాల్లో భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ పథకాన్ని సామాజిక న్యాయం, సాధికారత, గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖల సంయుక్త చొరవతో మానవీయ మురుగు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే ప్రమాదకర అభ్యాసాన్ని తొలగించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వంటి మూడు జాతీయ కార్పొరేషన్ల ద్వారా సాయం అందించే కొత్త రుణగ్రహితలతో మోడీ సంభాషించారన్నారు. షెడ్యూల్డ్ కులాలు,



సఫాయికర్మచారీలు, వెనుకబడిన తరగతులు, మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులతో మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం అందించాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఐఐటీహైదరాబాద్‌లో అనేక కొత్త వినూత్నమైన ఆవిష్కరణలకు ఆజ్యం పోస్తున్నారన్నారు. మానవ శ్రమకు తోడు సాంకేతికతను జోడించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చాన్నారు.

నేత్రదానం మహాదానం

నవతెలంగాణ-గజ్వేల్

నేత్రదానం మహా దానమని నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. బుదవారం గజ్వేల్ పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త దోమకొండ రమణయ్య అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అకాల మరణం చెందిన దోమకొండ రమణయ్య కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించి నేత్ర దానం చేయడం అభినందనీయమన్నారు. మృతి చెందిన వారి నేత్రాలను దానం చేస్తే పుణ్యం కలుగుతుందని ఒకరి కన్ను నలుగురికి చూపు కల్పించే భాగ్యం కలుగుతుందన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో జరగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ కిరణ్, హాస్పిటల్ యాజమాన్యం, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, దోమకొండ సురేందర్, సతీష్, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, దొంతుల సత్యనారాయణ, దోమకొండ రమణయ్య కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్: మండలంలోని కొల్గూరు ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి అమ్మ దీపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సుగుణాకర్ ముఖ్య అతిథిగా హాజరై బోధనలో విద్యార్థుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి దేశ భవిష్యత్తు విద్యార్థుల పైన ఆధారపడి ఉందని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత స్థానంలో స్థిరపడి దేశ భవిష్యత్తుకు పాటు పడాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డి. సంజన, ప్రధానోపాధ్యాయురాలిగా సర్‌హీన్, సనా, దీపిక, మనూష, భవిత, దేవిక రాజేష్ లోకేశ్వర్ అఖిల్ ఉపా ధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు సుగుణాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమా న్ని ఉపాధ్యాయులు సుకన్య, సిహెచ్ లక్ష్మి, జి ప్రణీతా రాణి, టి లింగం గౌడ్, కే హరిప్రసాద్, కే నరేష్ పర్యవేక్షించారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

నవతెలంగాణ-కొండపాక

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బందారం గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు పాలడుగు బాల్రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డిలు మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెడ్డీలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు మండల యువత అధ్యక్షులు బట్ట పరశురాములు రెడ్డి, సంఘం కోశాధికారి పాలడుగు సురేందర్ రెడ్డి, కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి , సహాయ కార్యదర్శిలు నర్ర నర్సింహారెడ్డి, కామిరెడ్డి నరసింహారెడ్డి, పాలడుగు రామిరెడ్డి, నిమ్మ రామకృష్ణారెడ్డి నర యాదవ రెడ్డి రాజిరెడ్డి కామిరెడ్డి ప్రతాపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పా లడుగు శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ కరుణాకర్ రెడ్డి, నర్రా శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



కార్పొరేషన్ ఏర్పాటుతో వీరశైవ లింగాయత్ బలిజ సమాజానికి మేలు

నవతెలంగాణ-సిద్దిపేట

లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో వీరశైవ లింగాయత్ బలిజ సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు శివప్ప అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరశైవ లింగ బలిజ సమాజం అధ్యక్షులు యాదగిరితో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుకు డిమాండ్ ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కార్యరూపం దాల్చలేదన్నారు. తమ సమాజానికి చెందిన నాయకులు సురేష్ షెట్కర్ ప్రత్యేక చొరవ చూపడంతో కార్పొరేషన్ ఏర్పాటు సాధ్యమైందన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న లింగాయత్ కుటుంబాలకు ఈ కార్పొరేషన్ ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించినందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, బట్టి విక్రమార్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కామారెడ్డి జిల్లా గుడిమెట్ నుండి కొలనుపాక వరకు జరిగే రేణుక చారి జయంతి పాదయాత్ర ఈ నెల 19న సిద్దిపేటకు చేరుకుంటుందన్నారు. వీరశైవ లింగాయత్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాజం నాయకులు శివకుమార్, రాజమౌళి, నాగరాజు, అరుణ్, శ్రీనివాస్, అనిల్, రంజిత్, బాహుబల్లి బద్రి పాల్గొన్నారు.



ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్

కుమ్మరి సంఘం నాయకుల ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ 584వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గజ్వేల్ మండల అధ్యక్షులు నాగపురి బాబు కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసి ఆమె చేసిన గొప్ప రచనలను గుర్తు చేశారు. ఆమె బాటలో నడుస్తూ ఆదర్శవంతంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కుమ్మరి సంఘం నాయకులు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచేలీచే స్వామి, మండలం ఉపాధ్యక్షులు కొలిచెలిమే మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి తొవ్వల యాదగిరి, మండల కోశాధికారి నాగపూర్ మహేష్ ,కొలిచేలిమే మల్లేశం, కుమ్మరి పోచయ్య, మండలం యూత్ ప్రెసిడెంట్ నాగపురి చందు, కుమ్మరి యాదగిరి, దాకూరి బాలచంద్ర, వడ్డేపల్లి యాదగిరి, శేగ్గారి కొండల్, నాంపల్లి కర్ణాకర్, బోనకొండ స్వామి, పల్లెపాడు శీను పాల్గొన్నారు.



రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- దౌల్తాబాద్

ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంతో బుధవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని ధర్మశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గంప రవి గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య కులస్తుల కోసం అన్ని కులాలతో సమానంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్ ద్వారా నిరుపేదలైన ఆర్యవైశ్య యువకులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సిద్దిపేట జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పబ్బ మాధవి దౌల్తాబాద్ మండల అధ్యక్షురాలు పసుపు నూరి పద్మ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు పబ్బ అశోక్ గుప్తా సముద్రాల పెద్ద శ్రీశైలం గుప్తా శ్రీరామ్ హరి కిషన్ బంధువుల వెంకటేశం జిల్లా శ్రీనివాస్ నారాయణ శ్రావణ్ సురేష్ శ్రీరామ్ కృష్ణంరాజు పార్శ శివకుమార్ ఐ త వీరేశం చంద్రశేఖర్ పసుపునూరి ఆంజనేయులు డాక్టర్ కిషన్ మెడికల్ శ్రావణ్ తోపాటు తాయితాలు పాల్గొన్నారు.



వెలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఏర్పాటు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం వెలికట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని బుధవారం ఏర్పాటు చేసినట్టు మండల అధ్యక్షులు వాసరి లింగారావు తెలిపారు. గ్రామ అధ్యక్షులుగా పెరుగు తిరుపతి, ఉపాధ్యక్షులుగా అమ్ముల కిషన్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మాట మహేష్, కార్యదర్శి గా ఆరుట్ల బాబు, బీసీ సెల్ అధ్యక్షులుగా పెరుగు ధర్మరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమురవెల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దొమ్మట ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముత్తని మధు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అమ్ముల నరేష్, జనరల్ సెక్రెటరీగా అమ్ముల రజినీకాంత్‌తో పాటు కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. చేశారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల్ సోషల్ మీడియా ఇన్చార్జి మేరుగు ప్రభాస్, కొండపాక ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు ఎర్ర బోయిన త్రినేష్ యాదవ్, పెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఒంటిపై కిరోసిన్ పోసుకొని యువతి ఆత్మహత్య



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కడుపునొప్పి భరించలేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన వడ్డేపల్లి శ్రీజ (23) కడుపునొప్పి తీవ్రం కావడంతో ఉదయం ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ శ్రీజ పరిస్థితి విషమించి ఇంటి వద్ద మృతి చెందింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. శ్రీజ కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నట్లు మేనమామ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం



నవతెలంగాణ-తొగుట: రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీ యమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు, జిల్లా ముదిరాజ్ జర్నలిస్టు సంఘం జిల్లా కార్యదర్శి ఉల్లెంగాల సాయి కుమార్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ముదిరాజ్‌ల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

రమణ కుమార్తె మృతి పట్ల ద్రిగ్బాంతి వ్యక్తం చేసిన మంత్రి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వడ్డేపల్లి రమణ కుమార్తె శ్రీజ బుధవారం మృతి చెందడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్బాంతి వ్యక్తం చేశారు. శ్రీజ మరణ వార్త తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో జరిగే కార్యక్రమాలను అన్నిటినీ రద్దు చేసుకొని హుటాహుటిన హుస్నాబాద్ లోని ప్రభుత్వ అస్పుత్రికి వెళ్లారు. అనంతరం కుమార్తె ను కోల్పోయిన బాధలో ఉన్న వడ్డేపల్లి రమణ కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పారు. అనంతరం అంతిమ యాత్రలో శ్రీజ పాడే మోశారు.



మంత్రి "పొన్నం" కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-అక్కన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని యాదవ సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీఆర్ఎస్ హయాంలో యాదవులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. గొర్ల స్కీముతో అప్పటి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ ద్వారా రాబోవు రోజుల్లో యాదవులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని ఆకాంక్షించారు.

సీసీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

నవతెలంగాణ- దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు లక్షల రూపాయలతో సీసీ పనులకు ఎంపీపీ గంగాధరి సంధ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల నుండి రెండు లక్షల రూపాయలతో సీసీ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సీసీ పూర్తయ్యాక ఆసుపత్రికి వచ్చే రోగులకు గతంలో పడ్డ ఇబ్బందులు వచ్చే వర్షాకాలం తర్వాత ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీటీసీ ఆది వనిత బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు ఆది వేణుగోపాల్, ముత్యం గారి యాదగిరి తోపాటు నాగరాజు పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాల స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తొగుట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై పిల్లలకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఐదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులై కింది స్థాయి తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో డిఈఓగా ఏ. సిరి, ఎంఈఓగా బీ.పావని, హెచ్ఎంగా బీ. ఆంజనేయులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సత్యవతి, రాములు, రామకృష్ణారెడ్డి, భాస్కర్, సురేష్ వ్యవహరించారు.



IN THE COURT OF THE
HON'BLE II ADDL. JUNIOR CIVIL
JUDGE AT SANGAREDDY
O.S.NO.1296 OF 2023

Between:
Smt. Radhika and another
...Plaintiffs
And
Tahasildhar and another
...Defendants

To,
All Concerned.

NOTICE

Take notice that the claimants filed the above case for Declaration of Legal Heirs against you and other Defendant, and the case is posted on 20-03-2024 for your appearance, you are appear in person or through counsel on 20-03-2024 At 10.30 A.M. Before the Hon'ble Court, failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//

Sd/-
G.SATHYANARAYANA
T SREENIVAS,
B.N.RADHAKRISHNA YADAV,
Advocates, P. No. 77,
Syndicate Bank Colony,
Secunderabad.
CELL:8686878769

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-దుబ్బాక

స్నేహితుడిని కలిసేందుకు బైక్ పై వెళుతున్న క్రమంలో అదుపు తప్పి గుంతలో పడడంతో ఓ యువకుడు మృతి చెందగా మరొక యువకుడికి స్వల్ప గాయాలైన ఘటన దుబ్బాక మండలం బల్వంతాపూర్ శివారులో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పురపాలిక కేంద్రానికి చెందిన ఆస చిన్న ముత్యం కుమారుడు ఆస సాగర్ (22) హైదరాబాద్ లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.మంగళవారం స్వగ్రామానికి వచ్చిన సాగర్ మాచాపూర్ లోని తన మిత్రుడు లోకేష్ ను కలిసేందుకు మరో మిత్రుడు జీడి దినేష్ తో కలిసి రాత్రి 11 గంటలకు తన తండ్రి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో బల్వంతాపూర్ శివారులోని వడ్డెర కాలనీ మూలమలుపు వద్ద వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుంతలో పడింది.సాగర్ తల ఇతర భాగాలకు గాయాలవడంతో వెంటనే దుబ్బాక లోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి కి తీసుకెళ్లగా అప్పటికే సాగర్ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి చిన్న ముత్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొగుట

కొద్ది రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని మరణించిన చింత కుమార్ కుటుంబానికి మాజీ సర్పంచ్ కీర్తి శేషులు బూస రామచంద్రారెడ్డి తనయుడు, ఎన్ఆర్ఐ బూస శ్రీనాథ్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం మండల కేంద్రంలో మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బూస నిరంజన్ రెడ్డి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధి శ్రీనా కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లచ్చుగారి మధు సూదన్ రెడ్డి, బక్కోల్ల నరసింహారెడ్డి, చిప్ప భాస్క ర్, చింత కిషన్ పాల్గొన్నారు.

